రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణల్లో అలరించారు.

- సాక్షి నెట్‌వర్క్


హుజూర్‌నగర్ : జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు, తదితరులు



కోదాడలో జెండావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి


హుజూర్‌నగర్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్


కోదాడరూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


మునగాల : తహసీల్దార్ కార్యాలయంలో..


కోదాడ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య, నాయకులు


చిలుకూరు : తహసీల్దార్ కార్యాలయంలో ..


నడిగూడెంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి


హుజూర్‌నగర్ : చింతలపాలెంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి


నేరేడుచర్ల : మున్సిపల్ కార్యాలయంలో..


కోదాడ : ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు


మఠంపల్లిలో రెవెన్యూ కార్యాలయం వద్ద..


పాలకవీడు : ఎంపీడీఓ కార్యాలయంలో..


గరిడేపల్లి : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కవిత


హుజూర్‌నగర్‌రూరల్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ తదితరులు


హుజూర్‌నగర్ : జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ పాలకవర్గం



మోతె : జెండావిష్కరణలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ ధనమూర్తి


హుజూర్‌నగర్ : పులిచింతల ప్రాజెక్టు వద్ద జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న టీఎస్ జెన్‌కో ఎస్‌ఈ దేశ్యా నాయక్

క్లుప్తంగా

కోటను సందర్శించిన కోదాడ కోర్టు సివిల్ జడ్జి భవ్య


నడిగూడెంలోని రాజావారి కోటను సందర్శించిన జడ్జి భవ్య, కుటుంబ సభ్యులు

నడిగూడెం : మండల కేంద్రంలో 120ఏళ్ల నాటి రాజావారి కోటను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కోదాడ జ్యుడీషియల్ కోర్టు మెజిస్ట్రేట్ కె.భవ్య కుటుంబ సభ్యులతో సందర్శించారు. నాడు అక్కడ వ్యవసాయాధికారి పనిచేస్తూ, జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాజావారి కోట చరిత్ర, నాటి పాలన, పాత కట్టడాల వివరాలను తెలుసుకున్నారు.

ఉత్తమ గ్రామీణ ఇన్నోవేషన్ కర్తకు సన్మానం


సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శి గిరిజాకుమారి తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన పిల్లుట్ల సాయికుమార్ జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఆయనకు ఉత్తమ విలేజ్ ఇన్నోవేషన్ అవార్డును గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా హైదరాబాద్‌లోని టీహబ్ (టీజీబీజీ) సంయుక్త అధికారి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్‌ను గ్రామపంచాయతీ కార్యదర్శి గిరిజాకుమారి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీత జయమ్మధనమూర్తి, జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బొల్లం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు సన్మానం


మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్‌ను సన్మానిస్తున్న కమిషనర్ అశోక్‌రెడ్డి పక్కన కౌన్సిలర్లు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం నేటితో ముగుస్తుండడంతో ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గానికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితలతో పాటు వార్డు కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం చైర్మన్ ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత మాట్లాడారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరు చేసిన నిధులతో తమ శక్తి కొద్ది మున్సిపాలిటీని అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొణతం చినవెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, బాష, నూకల సుగుణమ్మ, బాణోతు లలితభరత్, తాళ్లూరి సాయి, వేమూరి నాగవేణి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ


టై, బెల్టులు పంపిణీ చేస్తున్న దాత నాగరాజు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన యవకుడు యరగాని నాగరాజు ఆదివారం టై, బెల్టులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేరిగ మట్టపల్లి భారత రాజ్యాంగ గ్రంథాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు శ్రీనివాసరెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు రేణుక, శాంతి, సుధ, బాబు పాల్గొన్నారు.

భోజన ప్లేట్లు అందజేత


విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న దాతలు

చిలుకూరు : మండలంలోని నారాయణపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం గ్రామానికి చెందిన సీఐ కీసర నాగరాజు రూ.15వేల విలువ గల భోజన ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు ప్రతిఒక్కరూ చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా సాగర్ సిమెంట్స్ వార్షికోత్సవం


వార్షికోత్సవంలో పాల్గొన్న సాగర్ సిమెంట్స్ పరిశ్రమ అధికారులు

మఠంపల్లి : మండలంలోని సాగర్ సిమెంట్స్ పరిశ్రమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 50అడుగుల ఎత్తున 30అడుగుల వెడల్పుగల జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పరిశ్రమ ఎండీ.సమ్మిడి ఆనందరెడ్డి, అధికారులు రమణమూర్తి, సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, కొండలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి

కోదాడరూరల్ : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కర్ల ప్రేమానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బీసీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు 25శాతం సీట్లను కేటాయించాలని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ అధికారంలో వస్తే విద్యాశాఖకు 15శాతం నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్తీక్, అఖిల్ ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

హుజూర్‌నగర్ : పట్టణంలోని 13వ వార్డులో ఆదివారం పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాజానాయక్ మాట్లాడుతూ.. 13వవార్డులో రూ.12లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. వార్డులో ఎస్టీ శ్మశానవాటికకు డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.12లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. వాటిలో రూ.5లక్షలతో మట్టి పనులు, రూ.5లక్షలతో సీసీరోడ్డు, రూ.2లక్షలతో శ్మశానవాటికలో బోరు వేయిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మున్సిపాలిటీ నిధులు రూ.5లక్షలతో శ్మశానవాటిక ప్రహరీ పనులు చేయనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా 10వవార్డుల్లో రూ.4లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఆ వార్డు కౌన్సిలర్ గుండా ఫణికుమారితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, నాయకులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, తన్నీరు మల్లికార్జున్‌రావు, అమర్‌నాథ్‌రెడ్డి, జక్కుల మల్లయ్య, గల్లా వెంకటేశ్వరు, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు కె.శ్రీను, జె.శంభయ్య, రాంగోపి, సౌజన్య, ధనమ్మ, విజయలక్ష్మి, మంజుల, అస్మా, సతీష్, గాయత్రీ, వీరయ్య, నాయకులు గెల్లి రవి, అమర్‌నాథ్‌రెడ్డి, విజయ్, మల్లయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు జాగ్రత్తగా ఉండాలి

- మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నేరేడుచర్ల: అధికారులు ఒక చోట గులాం గిరి.. మరో చోట దాదాగిరి చేస్తే ఊరుకోమని, జాగ్రత్తగా ఉండాలని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి హెచ్చరించారు. నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మధ్య నెలకొన్న వివాదం కారణంగా అప్పిరెడ్డి ఆమరణ నిరహారదీక్షకు దారితీసింది. దీంతో ఆదివారం ఆయనను మాజీ మంత్రి పరామర్శించి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఏడాది కాలంగా అరచకాలు పెచ్చుమిరిపోయాయని, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అరాచకాలకు అడ్డాగా మారిందని ఆరోపించారు. బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులను బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు, ఉన్నతాధికారులు కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులుగానే పని చేస్తున్నారని, పోలీసులు దానిని సరి చేసుకోవాలన్నారు. రాబోయో కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిపై చేసిన ఫిర్యాదును విత్ డ్రా చేసుకోకపోతే భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజల్లో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రారంభమైందని, పతనం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.లక్షా 45 వేల కోట్ల అప్పులు చేసిందన్నారు. సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్, సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని మారయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, చిత్తలూరి పెద సైదులు, చెన్నబోయిన సైదులు, సైదిరెడ్డి, నాగరాజు, రాజేష్, రాములు, అనంత్ శ్రీనివాస్, పిచ్చి రెడ్డి, జగతయ్య, భరత్, హుస్సేన్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా

నేరేడుచర్ల : స్థానిక మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ సిబ్బందితో అప్పిరెడ్డిని అదుపులోకి తీసుకొని నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో సుమారు 20 నిమిషాల పాటు కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడారు. డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిపై మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి అసభ్యకరంగా మాట్లాడడంతో పాటు దాడికి యత్నించాడని, ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, హుజూర్‌నగర్ మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జయబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

అంబేడ్కర్ చిత్రపటాల బహూకరణ

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు రాయిరాల సుమన్ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలకు భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలను బహూకరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. నేటికి తాను 230అంబేద్కర్ చిత్రపటాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన రంజాన్, కొమ్ము రాంబాబు, ఓరుగంటి రవి, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు బి.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే నలమాద పద్మావతి


మునగాల : తాడువాయిలో పథకాల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి


హుజూర్‌నగర్‌రూరల్ : ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఆర్డీఓ

మునగాల : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలలో భాగంగా ఆదివారం మండలంలోని తాడువాయిలో లబ్ధిదారులకు పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.శిరీష, డీఎల్‌పీఓ యాదయ్య, వ్యవసాయ శాఖ ఏడీఏ యల్లయ్య, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ రమేష్‌దీనదయాళ్, ఎంపీఓ దార శ్రీనివాస్, ఏపీఓ శైలజ, ఏఓ రాజు, మాజీ వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా క్రీడల విభాగం అధికారి, మండల ప్రత్యేక అధికారి రామచందర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని ఆర్లెగూడెం గ్రామంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎంపికైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జగదీష్, ఆర్‌ఐలు మంత్రిప్రగడ సీతయ్య, శ్వేత, గ్రామకార్యదర్శి ప్రభాకర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు

నేరేడుచర్ల : సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడి వరకు అందించడమే లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ అన్నారు. ఆదివారం మండలంలోని దిర్శించర్ల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చినవెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, తహసీల్దార్ సురగి సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జావేద్, ఎస్‌ఐ రవీందర్‌నాయక్, చిల్లెపల్లి సహకార సంఘం చైర్మన్ వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సయ్య, డీటీ మౌనిక, ఆర్‌ఐ నరసయ్య, సురేష్‌రెడ్డి, రామారావు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఆర్డీఓ

హుజూర్‌నగర్‌రూరల్ : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వేపలసింగారంలో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను తహసీల్దార్ నాగార్జునరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపీడీఓ లావణ్య ఏఓ రావిరాల స్వర్ణ, పీఆర్ ఏఈ, గ్రామ ప్రత్యేక అధికారి మౌనిక, ఎస్‌ఐ ముత్తయ్య, ఏపీఓ శైలజ, వీరారెడ్డి, గోపిరెడ్డి, శ్రీనివాస్‌రెడి ఉన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని మండల ప్రత్యేక అధికారి వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వజినేపల్లిలో ప్రజాపాలన పథకాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.సురేందర్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.భూపాల్‌రెడ్డి, వ్యవసాయ అధికారి శశాంక్, ఏపీఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి డి.శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండలో సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ రాంచందర్‌రావు, తహసీల్దార్ వాజిద్‌అలీ, ఏఓ రజిని, పీఏసీఎస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి, సీతరాంరెడ్డి ఉన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి పి.సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం పథకాల అమలు కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఎంపీఓ విజయలక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ గోసుల రాజేష్, మాజీ వైస్‌ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని, సుధీర్, ప్రజలు పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్‌లో ఆదివారం అధికారులు లబ్ధిదారులకు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎస్.శంకర్, ఎంపీడీఓ లక్ష్మి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ కమలాకర్, ఏఓ కళ్యాణచక్రవర్తి, నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ఎస్‌వీ.సుబ్బారావు, గోపాల్, బుజ్జి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో జరిగిన సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో ఆదివారం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలకు సంబంధించిన పత్రాలను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ ప్రసాద్, తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ సరోజ, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, ఎస్‌ఐ నరేష్, ఎంపీఓ హరినాయక్, ఏపీఓ సురేష్, కార్యదర్శి నాగేశ్వరరావు ఉన్నారు.

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు ఆదివారం మండల స్పెషల్ ఆఫీసర్ రవినాయక్ మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మంగా, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏపీఓ ఉమా, కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రజా పాలన పథకాలు ప్రారంభం

మోతె : మండలంలోని విభళాపురంలో ఆదివారం సంక్షేమ పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను ఆదివారం మండల ప్రత్యేక అధికారి సీతారాంనాయక్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంఘమిత్ర, ఎంపీడీఓ ఆంజనేయులు, సంతోష్‌రెడ్డి, గురువారెడ్డి, ఏఓ అరుణ, శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.